బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి బుసాని వెంకటేశ్వరరావును నియమించింది. కార్యదర్శిగా బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు వ్యవహరిస్తారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీల వెనుకబాటుతనం, స్వభావం, చిక్కులపై లోతైన సమకాలీన అధ్యయనం చేయాలని, రాజ్యాంగంలోని నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి స్థానిక సంస్థల వారీగా దామాషా పద్ధతిలో కల్పించాల్సిన రిజర్వేషన్లను ప్రతిపాదించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. నెల రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని కమిషన్‌కు కాల పరిమితి విధించింది.

పడిపోతున్న సంతానోత్పత్తి - మందగమనంలో ప్రగతి

- ఏ దేశమైనా అభివృద్ధి సాధించాలంటే సమర్థ మానవ వనరులు కీలకం. అయితే దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. దీనివల్ల రాబోయే రోజుల్లో పని చేసేవారు తగ్గి వయోవృద్ధుల సంఖ్య పెరుగుతుంది. దాంతో దేశ ప్రగతి మందగిస్తుంది. సమాజానికి, ప్రభుత్వాలకు కొత్త సవాళ్లు ఎదురవుతాయి.
- మొత్తం పునరుత్పాదక రేటు/ సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్- టీఎఫ్ఆర్)
- ఒక స్త్రీ తన జీవితకాలంలో సగటున జన్మనిచ్చే పిల్లల సంఖ్యను 'పునరుత్పాదక రేటు' అంటారు. 2011లో దేశ సగటు పునరుత్పాదక రేటు 2.1 కాగా, పట్టణాల్లో 1.9, గ్రామాల్లో 2.7గా ఉంది.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1.8 కాగా, పట్టణాల్లో 1.7, గ్రామీణ ప్రాంతాల్లో 1.9గా ఉంది. శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే- 2017 నాటికి తెలంగాణలో 1.7, ఆంధ్రప్రదేశ్‌లో కూడా 1.7గా నమోదయ్యింది.
- 2011 నాటికి అతి తక్కువ పునరుత్పాదక రేటు గోవా, త్రిపురలో 1.4గా నమోదైంది. పెద్ద రాష్ట్రాల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో 1.7గా నమోదైంది. ఒక స్త్రీ సగటు పునరుత్పాదక రేటు 2 కు వస్తే దీర్ఘ కాలంలో జనాభా స్థిరత్వానికి వచ్చినట్లు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-4 (2015-16) ప్రకారం 2.2 గా పునరుత్పాదక రేటు ఉంది. ఆర్థిక సర్వే- 2024 ప్రకారం టీఎఫ్ఆర్ 2.21గా ఉంది.
- సంతాన నియంత్రణకు సంబంధించి ఒక్కరు ముద్దు, ఇద్దరు హద్దు, ముగ్గురు వద్దు అనేది భారత్ చాలా ఏళ్లుగా ఇస్తున్న నినాదం. తగ్గిపోతున్న సంతానోత్పత్తి రేటు దేశానికి పెను సవాలుగా పరిణమించనుంది. దీని పరిష్కారానికి ప్రభుత్వాలు విధానపరమైన చర్యలు చేపట్టాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. తగ్గిన సంతానోత్పత్తి రేటును ఇక్కడ గుర్తించాలి. ఈ క్రమంలో వివాహిత జంటలు ఎక్కువ సంతానాన్ని కనాలంటూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చేసిన ప్రకటనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
- 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభా భర్తీ రేటు కుచించుకుపోయింది. దీని అర్థం ఒకవైపు భారతీయుల్లో వార్ధక్యం పెరుగుతుంది. మరోవైపు రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే దేశంలో సంతానోత్పత్తి స్థాయిలు తగ్గాయి. భారతీయుల తలసరి ఆదాయ స్థాయి ప్రస్తుత 2896 డాలర్ల కంటే అధికమయ్యేందుకు దేశ జనాభా పెరగాల్సి ఉంది. అయితే కొన్ని సంవత్సరాల క్రితమే అది తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది.

ఉమ్మడి కుటుంబాలు తగ్గడం

- వర్ధమాన దేశాల వయోవృద్ధుల సమస్యలను ధనిక దేశాలతో పోల్చడానికి వీల్లేదు. స్వాతంత్ర్యానంతరం దారిద్ర్య ఊబి నుంచి భారత్ కొద్దిగా బయటపడింది. మనం సాధించాల్సిన అభివృద్ధి ఇంకా చాలా ఉంది. ఈ దశలో సంతానోత్పత్తి పడిపోవడం, వేగంగా పెరుగుతున్న వయోవృద్ధి జనాభా దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరగడమంటే మరొకరిపై ఆధారపడేవారు అధికం కావడం. వయోవృద్ధులు

పెరిగే కొద్ది ఉత్పాదక సామర్థ్యం కలిగిన పని చేసే వయసున్న వారి సంఖ్య తగ్గిపోతుంది.
- ప్రస్తుతం కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల సంతానోత్పత్తి రేటు 1.8 ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో అది 1.7 గడిచిన రెండు దశాబ్దాల్లో సిక్కిం రాష్ట్ర సంతానోత్పత్తి రేటు 50 శాతం మేర పడిపోయింది. నేడు భారత్ ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటి. ఈ దశలో పని చేసే యువత తగ్గిపోతే దేశం అధిక మూల్యం చెల్లించక తప్పదు.
- దేశంలో ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు చాలా ఎక్కువగా ఉంది. ఉదాహరణకు బీహార్‌లో సంతానోత్పత్తి రేటు 3, ఉత్తరప్రదేశ్‌లో 2.4. ఉత్తరాదితో తమకున్న వైవిధ్యం ఇదేనని దక్షిణ భారత వాసులు పెదవి విరుస్తుంటారు. అయితే ఈ పరిస్థితికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న అంతరాలే ప్రధాన కారణం. దేశంలో తగ్గిపోతున్న సంతానోత్పత్తి రేటుకు మరో ముఖ్య కారణం వేగంగా పెరిగిపోతున్న పట్టణీకరణ దాని మూలంగా అంతరించిపోతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పిల్లల్ని, పెద్దల్ని చూసుకోవాల్సిన బాధ్యత చాలా చోట్ల కుటుంబంలోని మహిళలపై పడుతుంది. ఉద్యోగం చేసే మహిళలు వీలైనంత తక్కువగా పిల్లల్ని కనడానికి మొగ్గు చూపుతున్నారు. కెరీర్‌ను దృష్టిలో పెట్టుకొని చాలా మంది పిల్లల్ని కనడాన్ని వాయిదా వేసుకుంటున్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాల్లో పిల్లల్ని చూసుకునే బాధ్యతను ఇంటి పెద్దలు తీసుకునేవారు. చిన్న కుటుంబాలు ఎక్కువయ్యాక ఇంట్లో పిల్లల ఆలనాపాలనా చూసే పెద్దలు కనుమరుగవుతున్నారు. దీంతో ప్రస్తుతం చాలామంది ఒక్క సంతానంతోనే సరిపెడుతున్నారు.
- దేశంలో తరాల మధ్య సరైన సమతౌల్యానికి సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాలి. ఇంతకంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు (5వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం)
  1) బీహార్- 3
  2) మేఘాలయ- 2.9
  3) ఉత్తరప్రదేశ్- 2.4
  4) జార్ఖండ్- 2.3
  5) మణిపూర్- 2.2
- ఒకవైపు దేశీయంగా యువతలో నైపుణ్యాల కొరత వేధిస్తుంది. మరోవైపు తగ్గిపోతున్న సంతానోత్పత్తి రేటు మూలంగా భారత్ అధిక యువ జనాభా వల్ల కలిగే ప్రయోజనాన్ని పూర్తిగా పొందలేకపోతుంది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. వృద్ధులకు మెరుగైన సదుపాయాలు కల్పించే వృద్ధాశ్రమాలు, శిశు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి పాలకులు నడుం బిగించాలి. అందరికీ పింఛన్, వైద్య సదుపాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఆయుష్మాన్ భారత్ పథకంపై అనేక అధ్యయనాలు జరిగాయి. రాయితీపై వైద్య సేవలు అందిస్తే వయోవృద్ధులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఈ అధ్యయనాలు వెల్లడించాయి.

నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ లీసెర్చ్ సంస్థ ప్రకారం

- ప్రస్తుతం దేశ జనాభాలో వయోవృద్ధుల వాటా 10 శాతం ఉంది. 2050 నాటికి 19.5 శాతానికి చేరుకుంటుందని అంచనా. సామాజిక, ఆర్థికాంశాలతో విడదీయరాని సంబంధమున్న కీలకాంశం. ఇది రాబోయే రోజుల్లో 70 నుంచి 90 ఏళ్ల మధ్య వయసున్న వారి వైద్యఖర్చులు దాదాపు రెట్టింపవుతాయని అమెరికాకు చెందిన 'నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్' అధ్యయనంలో తేలింది.
- దీర్ఘకాలిక వ్యాధులు, వయో సంబంధమైన ఇతర ఆరోగ్య సమస్యల వల్ల వృద్ధుల వైద్య వ్యయం పెరగనుంది. ఇలాంటి పరిస్థితుల్లో 70 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించేలా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం విస్తరించడం హర్షణీయం. దీని ద్వారా ఆరు కోట్ల మందికి ప్రయోజనం చేకూరనుంది. వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కొత్త జంటలు ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటే వారి ఆదాయాలు పెరిగేలా సమర్థ విధానాలను పాలకులు రూపొందించి అమలు చేయాలి. నానాటికి కట్టు తప్పుతున్న జీవన వ్యయాలు దిగివచ్చేలా చూడటమూ తప్పనిసరి.

జనన, మరణ రేటు (బర్త్ అండ్ డెత్ రేట్)

- జనాభా పెరుగుదలను ప్రధానంగా జనన రేటు, మరణ రేటు వలసలు ప్రభావితం చేస్తాయి.

జనన రేటు: వెయ్యి మంది జనాభాకు ఒక సంవత్సర కాలంలో పుట్టే పిల్లల సంఖ్యను జనన రేటు అంటారు.

మరణ రేటు: వెయ్యి మంది జనాభాకు ఒక సంవత్సర కాలంలో మరణించే వారి సంఖ్యను మరణ రేటు అంటారు.

1)అత్యధిక జనన రేటు నమోదైన దశాబ్దాలు 1961, 1911 (49)
2) అత్యల్ప జనన రేటు నమోదైన దశాబ్దం 2011 (23)
3) అత్యధిక మరణ రేటు నమోదైన దశాబ్దం 1921 (47)
4) అత్యల్ప మరణ రేటు నమోదైన దశాబ్దం 2011 (5.4)
5) జనన రేటు ఆంధ్రప్రదేశ్‌లో 17, తెలంగాణలో 18
6) మరణ రేటు ఆంధ్రప్రదేశ్‌లో 7.3, తెలంగాణలో 6.7
7) దేశంలో సహజ వృద్ధి రేటు 14.3, ఆంధ్రప్రదేశ్ 9.7, తెలంగాణలో 11.3. జనన రేటు, మరణ రేటుకు గల తేడాను సహజ వృద్ధి రేటు అంటారు.
8) దేశ సహజ వృద్ధి రేటు అత్యధికంగా ఉన్న దశాబ్దం 1971, 1981
9) దేశంలో సహజ వృద్ధి రేటు అత్యల్పంగా ఉన్న దశాబ్దం 1921

యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ ప్రకారం (యూఎన్ఎఫ్‌పీఏ)

- యూఎన్ఎఫ్‌పీఏ 2023 నివేదిక ప్రకారం మొత్తం ప్రపంచ పునరుత్పాదకత రేటు 2.3 కాగా, దేశంలో 2 గా ఉంది.
  1) దేశంలో 0-14 వయో సమూహంలో 25 శాతం మంది ఉన్నారు
  2) 10-19 వయో సమూహంలో 18 శాతం మంది ఉన్నారు
  3) 25-64 వయో సమూహంలో 68 శాతం మంది ఉన్నారు
  4) 65 పైన వయో సమూహంలో 7 శాతం మంది ఉన్నారు.
- మొత్తం ప్రపంచ జనాభా 804.5 కోట్లు. అభివృద్ధి చెందిన ప్రాంత జనాభా 127.6 కోట్లు. తక్కువ అభివృద్ధి చెందిన జనాభా 676.9 కోట్లు. వెనుకబడిన ప్రాంతాల జనాభా 115.1 కోట్లు.
- యూఎన్ఎఫ్‌పీఏ ప్రకారం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచింది. చైనా జనాభా 142.57 కోట్లు కాగా, భారత్ జనాభా 142.86 కోట్లు.
- మొత్తం ప్రపంచ ఆయుప్రమాణం పురుషుల్లో 71, మహిళల్లో 76 ఉండగా, దేశంలో ఆయుప్రమాణం పురుషుల్లో 71, మహిళల్లో 74గా ఉంది.

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068

Scholarships

Scholarship Name : OakNorth STEM Scholarship and Mentorship Programme

Description: OakNorth STEM Scholarship and Mentorship Programme aims to provide financial support to meritorious and underprivileged female students belonging to Uttarakhand, Bihar and Haryana pursuing graduation in STEM (Science, Technology, Engineering, Mathematics) subjects from government colleges/universities.

Eligibility: Female students from Haryana, Uttarakhand and Bihar who have passed Class 12 and are currently pursuing graduation (any year) in STEM-related subjects from government universities/colleges are eligible. The annual family income of the applicants must be less than INR 3.5 lakh from all sources. Aggregate marks secured by candidates in the Class 12 (or equivalent) examination must be 80% or above (with the exception of children with single parents or orphans) and 65% in the previous class/semester/year (if applicable).

Prizes & Rewards: INR 30,000 (fixed amount)
Last Date to Apply: 18-11-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/namasthe/ONSS3